St 1 Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 19 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 20 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 19 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 20 January 2026 PAGES : 8 PRICE : 3/-

## సమయం ఆసన్నమైంది.. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ కీలక పోస్ట్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 19)

వనరుల పరంగా ఎంతో కీలక దీవి అయిన గ్రీన్?లాండ్? ను చేజిక్కించు కుంటామంటూ ట్రంప్? చేస్తున్న హెచ్చరికలను గ్రీన్?లాండ్?, డెన్మార్క్?లతో పాటు ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డెన్మార్క్?(ఐవఅమ్ఖితీఎ)పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్?లాండ్? భద్రతకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని నాటో 20 ఏళ్లుగా చెబుతున్నా డెన్మార్క్? ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. రష్యాను ఎదుర్కోవడంలో అది విఫలమవడంతో భద్రతా కారణాల దృష్ట్యా తాము ఇప్పుడు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. సమయం వచ్చింది కాబట్టే ఈ విషయంలో తాము కల్పించుకున్నామన్నారు. ఎలాగైనా గ్రీన్?లాండ్?ను చేజిక్కించుకుంటామన్నారు. -మిగతా 2లో

## ప్రయాణికుల ఫిర్యాదుపై స్పందించిన మంత్రి మండిపల్లి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 19)

రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్?లో విజయవాడ, విశాఖ వైపు బస్సులు లేవంటూ ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. దీనిపై వచ్చిన ట్రోలింగ్?పై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించారు. డీపీటీఓతో ఫోన్?లో మాట్లాడారు. విజయవాడ, విశాఖకు అదనపు బస్సులు ఏర్పాటు చేశామని అధికారులు వివరణ ఇచ్చారు. అదేవిధంగా నిన్న రాత్రి హైదరాబాద్?కు వెళ్లిన బస్సులు తిరుగు ప్రయాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇవాళ సాయంత్రం 10 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. చుట్టుపక్కల డిపోల నుంచి బస్సులు తరలించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ, విశాఖ, హైదరాబాద్? వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# ఓట్ల కోసం దేశ భద్రతతో ఆటలా



### చొరబాటుదారులకు తృణమూల్? వత్తాసు
### భూముల్ని ధారాదత్తం చేసిన కాంగ్రెస్?
### అస్సాం, బెంగాల్? సభల్లో మోదీ విమర్శలు
### కాజీరంగా ఎలివేటెడ్? కారిడార్? శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 19)

సింగూర్, కలియాబొర్?: ఓటుబ్యాంకు రాజకీయాల కోసం పశ్చిమబెంగాల్?లోని తృణమూల్? కాంగ్రెస్? సర్కారు దేశ భద్రతతో ఆటలాడుకుంటోందని ప్రధాని మోదీ ఆరోపించారు. అస్సాంను కాంగ్రెస్? పాలించినప్పుడు ఓట్ల కోసం భూముల్ని చొరబాటుదారులకు అప్పగించిందని విమర్శించారు. ఆదివారం ఆయన అస్సాంలోని కలియాబొర్, పశ్చిమబెంగాల్?లో హుగ్లీ జిల్లా సింగూర్?లో బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఓటర్లు సుపరిపాలన, అభివృద్ధి కోరుకుంటున్నారని.. బిహార్? ఎన్నికలు, తిరువనంతపురం, ముంబయి స్థానిక ఎన్నికల్లో స్పష్టమయిందన్నారు.

**కాంగ్రెస్?కు అభివృద్ధి ఎజెండా లేదు :** "దేశాన్ని ఎన్నో ఏళ్లు పాలించినప్పటికీ కాంగ్రెస్?కు అభివృద్ధి ఎజెండా లేదు. అందువల్లే ఆ పార్టీ.. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. కాంగ్రెస్? తన రాజకీయాల కోసం భారత వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టింది. చొరబాటుదారుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం కాంగ్రెస్? ఎన్నో ఏళ్లు అస్సాంలో వారికి ఆశ్రయమిచ్చింది. కాంగ్రెస్? పెంచి, పోషించిన అక్రమ వలసదారులు ప్రజల భూముల్ని ఆక్రమించుకుంటున్నారు" అని మోదీ పేర్కొన్నారు.

**మాపై విశ్వాసం మరింత బలపడింది :** ఇటీవలి ఎన్నికల ఫలితాలను ప్రధాని ఉదహరిస్తూ, భాజపాపై ప్రజా విశ్వాసం మరింత బలపడిందని చెప్పారు. బిహార్?లో 20 ఏళ్ల తర్వాత కూడా రికార్డుస్థాయి ఓట్లు, సీట్లు -మిగతా 2లో

## విధ్వంస పాలన క్రెడిట్ జగన్?ది.. విజనరీ క్రెడిట్ చంద్రబాబుది: నిమ్మల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 19)

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను జగన్ దారి మళ్లిస్తే.. దళితులు, క్రైస్తవులు, మైనార్టీల సంక్షేమమే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో రూ.కోటి 80 లక్షలతో క్రైస్తవ శ్మశాన వాటిక సుందరీకరణ, అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు."అధికారం దక్కలేదనే పగతో వైకాపా నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు జగన్? ప్రయత్నిస్తున్నారు. విధ్వంస పాలన క్రెడిట్? జగన్?ది.. విజనరీ క్రెడిట్? చంద్రబాబుది" అని నిమ్మల పేర్కొన్నారు.

## బీఆర్ఎస్, వైకాపా కుమ్మక్కై చంద్రబాబుపై ఆరోపణలు ఎంపీ కలిశెట్టి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 19)

బీఆర్?ఎస్?, వైకాపా కుమ్మక్కై ఏపీ సీఎం చంద్రబాబుపై ఆరోపణలు చేస్తున్నాయని తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ రెండు పార్టీలది ఒకే అజెండా అని విమర్శించారు. గోదావరి జలాలపై బురద రాజకీయాలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్?లోని ఎన్టీఆర్? ట్రస్ట్? భవన్?లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడారు.

"జగన్? కోర్టుకు హాజరైతే బీఆర్?ఎస్? వాళ్లు ఫ్లెక్సీలు పెట్టి స్వాగతం పలుకుతున్నారు. కేటీఆర్? ఖమ్మం వెళ్తే వైకాపా నేతలు ఫ్లెక్సీలు కడుతున్నారు. స్నేహం ముసుగులో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదు. జగన్? బెంగళూరులో కూర్చొని కుట్రలు చేస్తున్నారు. బీఆర్?ఎస్? నేతలు కూడా అందులో భాగమవుతున్నారు. జగన్? ఐదేళ్లు సీఎంగా ఉన్నా ఒక్క పరిశ్రమ అయినా రాయలసీమకు తెచ్చారా? జగన్?, బీఆర్?ఎస్? నేతలు సొంత వ్యాపారం కోసం కాకుండా అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారైనా ప్రజా సమస్యలపై చర్చించారా?" అని కలిశెట్టి అప్పలనాయుడు ప్రశ్నించారు.


## దావోస్ వేదికగా పెట్టుబడుల వేట.. పక్కా ప్రణాళికతో సీఎం చంద్రబాబు బృందం

### దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్న సీఎం చంద్రబాబు
### పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వ బృందం పర్యటన
### గ్రీన్ ఎనర్జీ, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ రంగాలపై ప్రధానంగా దృష్టి
### వివిధ దేశాల పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పోరాతో సమావేశాలు
### మంత్రులు లోకేశ్?, టీజీ భరత్ తో కలిసి పర్యటిస్తున్న సీఎం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 19)

ఏపీకి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు స్విట్జర్లాండ్ పర్యటనకు బయల్దేరారు. కాసేపట్లో జూరిచ్ చేరుకోనున్న ఆయన, అక్కడి నుంచి దావోస్ వెళ్లి నాలుగు రోజుల పాటు జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఫ్) సదస్సులో పాల్గొంటారు. సీఎం వెంట మంత్రులు నారా లోకేశ్?, టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా పలువురు ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ఉన్నారు.

ఈ ఏడాది డ?బ్ల్యూఈఎఫ్? సదస్సుకు రికార్డు స్థాయిలో సుమారు 130 దేశాల నుంచి 3 వేల మంది ప్రతినిధులు, 60 దేశాల ప్రభుత్వ అధినేతలు హాజరవుతారని అంచనా. భారతదేశం నుంచి ఏడుగురు ముఖ్యమంత్రులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించేందుకు ఏపీ ప్రభుత్వం -మిగతా 2లో



## విజయసాయి ట్వీట్ పై బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ స్పందన



### వైసీపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందన్న మాధవ్
### అక్రమాలకు పాల్పడిన వారికి తప్పకుండా శిక్ష పడుతుందని వ్యాఖ్య
### బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీకి వచ్చామన్న మాధవ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 19)

ఏపీ రాజకీయాల్లో త్వరలోనే సంచలన పరిణామాలు చోటుచేసుకోనున్నాయని రాష్ట్ర బీజేపీ చీఫ్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం లిక్కర్ అవినీతికి మాత్రమే పరిమితం కాకుండా అనేక అక్రమాలు, అరాచకాలకు పాల్పడిందని విమర్శించారు. అక్రమాలకు పాల్పడిన వారెవరికైనా తప్పకుండా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకోబో తోందని వెల్లడించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా చేసిన ట్వీట్ పై స్పందిస్తూ ఆయన ఈ మేరకు స్పందించారు. -మిగతా 2లో

## జ్యూరిక్‌లో మంత్రి నారా లోకేశ్‌కు ప్రవాసాంధ్రుల ఘనస్వాగతం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 19)

ఏపీ మంత్రి నారా లోకేశ్? స్విట్జర్లాండ్?లోని జ్యూరిక్? చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్?ఆర్?ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్? అక్కడి నుంచి దావోస్?కు వెళ్లనున్నారు.

ఏపీని నమ్మకమైన గ్లోబల్? గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్? అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్?'లో పోస్ట్? చేశారు. 90వ దశకంలోనే భారత్?కు తొలి గ్లోబల్? బ్రాండ్? అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

## రెవెన్యూ క్లినిక్‌లో వచ్చిన అర్జీలను గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలి

### జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు







**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 19)**
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ క్లినిక్‌లో వచ్చిన అర్జీలను గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం మార్కాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఇంచార్జి జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, మార్కాపురం, కనిగిరి ఆర్డీఓలు శివరామిరెడ్డి, కేశవర్ధన్‌రెడ్డి, ఎస్డిసి సత్యనారాయణలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడినందున, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చిన అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అలాగే రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ఇంటి పన్నులు కట్టండి

## మున్సిపాల్టీ అభివృద్ధికి సహకరించండి

### అపోహలు వద్దు...అదనపు రుసుం కట్టొద్దు
### పన్నులు కట్టి ఉత్తమ పౌరులుగా నిలబడండి
### గతంలో తొలగొంచిన ఆక్రమణల హద్దు దాటద్దు
### పొదిలి మున్సిపల్ కమిషనర్ ఏ మారుతీరావు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 19)**
పొదిలి నగరపంచాయితీ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాల్టీ అభివృద్ధికి సహకరించాలని నగర కమీషనర్ ఏ మారుతీరావు తెలిపారు. పన్నులు సకాలంలో కట్టకపోతే రెండు శాతం జరిమానాతో కట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఏళ్ల తరబడి వేల రూపాయల




పన్నులు కట్టక పోవడంతో నగరపంచాయితీకి గుదిబండలా తయారైందన్నారు. మున్సిపల్ సిబ్బందికి వేతనాలు కుడా ఇవ్వలేని పరిస్దితి నెలకొందని తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వం ప్రోత్సాహకంగా జరిమానాలు తగ్గిస్తుందన్నారు. గతంలో తొలగించిన ఆక్రమణలు మరల ముందుకు వస్తున్నారని, వాటి పై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుగా సిబ్బందిచే మౌఖికంగా ఈ పాటికే తెలియజేశామన్నారు. త్వరలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించి మొండి బకాయిలకు నొటిసులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పొదిలి అభివృద్ధికి దోహదాపడాలనుకునే వారు తప్పనిసరిగా పన్నులు సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

### వెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జనసేన పార్టీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జనవరి 19)**
సింగరాయకొండ మండల అధ్యక్షుడు ఐనాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్, సింగరాయకొండ మండలం ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీను, పొన్నలూరు మండలం నాయకులు పత్తిపాటి మాధవరావు, మిడసల అనిల్, ఎనిమిరెడ్డి మాల్యాద్రి, నగరికంటే రాము, దారం పవన్ కుమార్, నూకతోటి కొండలరావు, నూకతోటి మాధవ పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## ఓట్ల కోసం దేశ భద్రతతో ఆటలా

తమకే వచ్చాయని గుర్తుచేశారు. మహారాష్ట్ర మున్సిపల్? ఎన్నికల్లోనూ భాజపాకి ప్రజలు రికార్డు స్థాయి మద్దతు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్? జన్మస్థలమైన ముంబయిలోనే ఆ పార్టీ నాలుగైదు స్థానాలకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో తొలిసారిగా భాజపా మేయర్? ఎన్నికయ్యారని, దేశమంతటా ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. రూ.6,957 కోట్లతో కాజీరంగా ఎలివేటెడ్? కారిడార్?కు శంకుస్థాపన చేశామని, దీనివల్ల వరదల సమయంలో ఖడ్గమృగాలు, ఏనుగులు, పులుల వంటి వన్యప్రాణులకు సురక్షిత మార్గం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రెండు అమృత్? భారత్? రైళ్లను వర్చువల్?గా జెండా ఊపి ప్రారంభించారు.

**అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపులు**

ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పాలనలో పశ్చిమబెంగాల్?లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను బెంగాల్? ప్రజలకు అందకుండా మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని, సరిహద్దులో కంచె నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడం లేదని చెప్పారు. బిహార్?లో జంగిల్? రాజ్?కు తగిన బుద్ధి చెప్పినట్లే.. 2026 ఎన్నికల్లో 'మహా జంగిల్? రాజ్?'కు ముగింపు పలుకుతామన్నారు. బెంగాల్? సరిహద్దుల్ని కాపాడుకోవాలంటే సొంత ప్రయోజనాల కోసం కాకుండా దేశాభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం కావాలన్నారు. బెంగాల్?లో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్? నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు. బెంగాల్?లో రూ.830 కోట్ల అభివృద్ధి పనుల్ని ఆయన ప్రారంభించారు. కోల్?కతాలోని వేర్వేరు స్టేషన్ల నుంచి కొత్తదిల్లీ, వారణాసి, చెన్నైలకు వెళ్లే మూడు అమృత్? భారత్? రైళ్లను ప్రారంభించారు.

## సమయం ఆసన్నమైంది..

## గ్రీన్?లాండ్?పై ట్రంప్? కీలక పోస్ట్?

**ఇకపై శాంతి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు..**

ఈ నేపథ్యంలో ట్రంప్? నార్వే ప్రధాని జోనాస్? గహర్ స్టోర్?కు లేఖ రాశారు. అందులో తాను 8 యుద్ధాలు ఆపినప్పటికీ తనకు శాంతి బహుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో ఇకపై కేవలం శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇప్పటినుంచి అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించే ఆలోచిస్తానన్నారు. నాటోకి పంపిన మరో లేఖలో ట్రంప్? గ్రీన్?లాండ్? గురించి ప్రస్తావిస్తూ.. ఆ దేశాన్ని చైనా, రష్యాల నుంచి డెన్మార్క్? రక్షించలేనప్పుడు గ్రీన్?లాండ్?పై దానికి యాజమాన్య హక్కు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నాటోను స్థాపించినప్పటినుంచి అమెరికా దానికోసం చాలా చేసిందని.. ఇప్పుడు తమకోసం నాటో ఏదైనా చేయాలన్నారు. గ్రీన్?ల్యాండ్?పై మనకు పూర్తి నియంత్రణ లేకపోతే ప్రపంచం సురక్షితంగా ఉండదని హెచ్చరించారు.గ్రీన్?లాండ్? విషయంలో తమకు మద్దతు తెలపని దేశాలపై 10శాతం అదనపు సుంకాలను విధిస్తున్నట్లు ట్రంప్? చేసిన ప్రకటనపై బ్రిటన్?తోపాటు ఈయూ దేశాలు మండిపడడంతో అమెరికా అధ్యక్షుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్యలపై ఫ్రాన్స్? అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్? మెక్రాన్? మాట్లాడుతూ.. ట్రంప్? బెదిరింపులకు లొంగేది లేదని, గ్రీన్?లాండ్? ఎప్పటికీ డెన్మార్క్?లో భాగమేనని స్పష్టం చేశారు. ఐరోపా యూనియన్?కు చెందిన వాణిజ్య ఆయుధం 'ట్రేడ్? బజూక'(ౡతీఖనవ ఝఖఓశీశీఝ)ను తొలిసారి వాడాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

## విజయసాయి ట్వీట్ పై బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ స్పందన

అనంతరం పార్టీ విషయాలపై మాట్లాడుతూ, బీజేపీలో మూడేళ్లకు ఒకసారి జాతీయ అధ్యక్షుడు మారే సంప్రదాయం ఉందని చెప్పారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ బీజేపీ అని, దేశవ్యాప్తంగా పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. బీజేపీ జాతీయ నూతన అధ్యక్షుడి ఎన్నిక నేపథ్యంలో తాము ఢిల్లీకి వచ్చామని వివరించారు.
నితిన్ నబీన్?కు మద్దతుగా ఏపీ బీజేపీ తరఫున రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్నామని మాధవ్ తెలిపారు. ఒక్కో సెట్లో 20 మంది సభ్యులు ఉండేలా నామినేషన్లు వేస్తున్నామని చెప్పారు. మరోవైపు, ఈరోజు సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనుంది. సాయంత్రం 4 నుంచి 6 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. అనంతరం, సాయంత్రం 6 గంటలకు పార్టీ జాతీయ కొత్త అధ్యక్షుడి పేరును బీజేపీ అధిష్ఠానం ప్రకటిస్తుంది. ఒకవేళ ఏకగ్రీవం అయితే, నిర్ణీత సమయం కంటే ముందే ప్రకటించే అవకాశం ఉంది.

## దావోస్ వేదికగా పెట్టుబడుల వేట..

## పక్కా ప్రణాళికతో సీఎం చంద్రబాబు బృందం

పక్కా ప్రణాళికతో సిద్ధమైంది. ఇందుకోసం ప్రత్యేకంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు కూడా రూపొందించింది.ప్రధానంగా గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమోనియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ వంటి భవిష్యత్ ఆధారిత రంగాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. వీటితో పాటు టూరిజం, హాస్పిటాలిటీ, విద్య, వైద్య రంగాల్లోనూ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రణాళికలు రచించింది. రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, నూతన పాలసీలను ప్రపంచ స్థాయి కంపెనీలకు సీఎం బృందం వివరించనుంది.ముఖ్యంగా అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటు, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేసేందుకు చేపట్టిన 'అడ్వాన్స్?డ్ క్వాంటం స్కిల్లింగ్' కోర్సు గురించి సదస్సులో ప్రముఖంగా ప్రస్తావించనున్నారు. ఇప్పటికే ఈ కోర్సులో 50 వేల మంది నమోదు చేసుకున్న విషయాన్ని పారిశ్రామికవేత్తల దృష్టికి తీసుకెళ్లనున్నారు. అలాగే, కాకినాడలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ అమోనియా-గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్లాంట్ ప్రాజెక్టును కూడా ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. గతేడాది (2025) జరిగిన డ?బ్ల్యూఈఎఫ్ సదస్సులో జరిపిన చర్చల ద్వారా ఏపీ సుమారు రూ.2.36 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగింది. ఈసారి అంతకుమించిన పెట్టుబడులను రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యటన తొలి రోజే సీఎం చంద్రబాబు ఏడు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందులో భాగంగా 20 దేశాల నుంచి హాజరయ్యే తెలుగు ప్రజలతో 'తెలుగు డయాస్పోరా' వేదికగా సమావేశం కానున్నారు.

## పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలి

### అర్జీలు రీఓపెన్ కాకుండా పరిష్కరం చేయాలి
### 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్




**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 19)**
పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా, అర్జీలు రీఓపెన్ కాకుండా పరిష్కరం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు నిర్వహించే పిజిఆర్ఎస్ నందు జాయింట్ కలెక్టర్ భావన, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్ తో కలసి జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. గతంలో జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కరం పై మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా, అర్జీలు రీఓపెన్ కాకుండా వెంటనే పరిశీలించి పరిష్కరం చేయాలని సంబంధించిన అధికారుల ను ఆదేశించారు. క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులతో మాట్లాడలని అప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. వారం లో వచ్చిన అర్జీలను ఆ వారంలో పరిష్కరం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఆడిట్ పెండింగ్‌లో ఉన్నవి పరిశీలించి పరిష్కరం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పరిష్కారం చేయలేని అర్జీలు ఎందుకు పరిష్కరం కాలేదోన్న సమాచారాన్న లెటర్ లేదా వాట్సాఅప్ ద్వారా అర్జీదారులు తెలియజేయాలన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలు అయిన తర్వాత మొదటి సారిగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపోకోవడం జరుగుతోందని, గత సంవత్సరం కంటే భిన్నంగా ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడానికి అధికారులు అందరు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రశంస పత్రాలు అధికారులకే కాకుండా వివిధ స్వచ్ఛంద సంస్థలు ఎన్జీవోలు ప్రజాసేవకు అంకితమైన వారిని కూడా ఈ సంవత్సరం పశంస పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావు, డిఈఓ డి శ్రీనివాస్, సిపి ఓ ఏ ఎస్ రాజు, ఐసిడిఎస్, గృహ నిర్మాణ సంస్థ పిడిలు రాధమాదవి, వెంకటేశ్వరరావు, మార్క్‌ఫెడ్ డి యం కరుణశ్రీ, డిసిహెచ్ ఎస్ పద్మావతి, ఆర్టీసి రీజనల్ మేనేజర్ విమల, డిటిసి పరంధామరెడ్డి, జియం డిఐసి రామకృష్ణ, పశుసంవర్ధకశాఖ జెడి వేణుగోపాల్, బిసి సంక్షేమశాఖ డి డి శివలీలా, ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, డియల్‌డిఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి, విభాగాల ఏర్పాట్ల పై సూచనలు చేసిన జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 19)**
మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించి, వివిధ విభాగాల నిర్వహణకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ప్రదేశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్‌బీ, స్పెషల్ బ్రాంచ్, ఐటి కోర్, డీపీఓ తదితర కీలక విభాగాల ఏర్పాట్లకు సంబంధించిన పనులను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నూతన జిల్లాకు అనుగుణంగా అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పోలీస్ క్వార్టర్స్ చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ , అక్కడ భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలపై పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బందికి అవసరమైన వసతులను మెరుగుపరచడంతో పాటు, కార్యాలయాల్లో సమర్థవంతమైన పరిపాలన, నిర్వహణ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ వెంట మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ యం శ్రీనివాసరావు, మార్కాపురం సీఐ యం సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్ఐ సైదులు బాబు, పెద్దారవీడు ఎస్ఐ సాంబశివయ్యతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.




## మన్నం సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన సుచిత్ర వీరయ్య చౌదరి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)**
నాగులుప్పలపాడు మండలం వినోదరాయునిపాలెం గ్రామంలో ఇటీవల గుండె నొప్పితో మరణించిన మన్నం సుబ్బారావు కుటుంబ సభ్యులు మాధవి, నరేంద్రలను సోమవారం ప్రకాశం జిల్లా గ్రంధాలయ పరిషత్ ఛైర్‌పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, వినోదరాయునిపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి నాగరాజు, కనుపర్తి ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ఈదర నాని, కార్యదర్శి నడిపినేని శేషగిరిరావు, ఓలేటి పాండురంగారావు, స్వర్ణ కిషోర్ బాబు, మెట్టు సుబ్బయ్య నాయుడు, తెలుగు యువత అధ్యక్షులు ముప్పవరపు అభిరామ్ చౌదరి, ఐటిడిపి ఈదర బాలాదిత్య, నడిపినేని లక్ష్మీనారాయణ నాయుడు, కొండలు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



## షణ్ముఖ వెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీవో డాక్టర్ పి సుజాత

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 19)

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత చేతుల మీదగా షణ్ముఖ వెలుగు దినపత్రికి కొండపి నియోజకవర్గ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తల రాస్తూ ప్రజల మన్ననలను పొందుతుందని, షణ్ముఖ వెలుగు విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వడ్డే రాము, ఏపీవో సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లు

- అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం - ఈ నెల 27 నుంచి ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 23 నుంచి పబ్లిక్ ఎగ్జామ్స్ - ఆర్ఐఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 19)

ఇంటర్మీడియట్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు స్పష్టం చేశారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈనెల 27వ తేదీ నుంచి ప్రాక్టికల్ పరీక్షలు, ఫిబ్రవరి 23వ తేదీ నుంచి పబ్లిక్ ఎగ్జామ్స్ ప్రారంభం కానున్నందున అధికారులతో ఆయన సోమవారం ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలు, జిల్లాలోని పరిస్థితిని ఆర్ఐఓ ఆంజనేయులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీని పై కలెక్టర్ స్పందిస్తూ వేల మది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ పరీక్షల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, సిట్టింగ్ స్క్వాడ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలని ఆయన చెప్పారు. ప్రశ్న పత్రాలు, ఆన్సర్ షీట్స్ తరలింపు సమయంలో బందోబస్తు, పరీక్షల సమయంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా రవాణా సౌకర్యం, పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, వైద్య శిబిరం ఏర్పాటు, పారిశుద్ధ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాక్టికల్స్ పరీక్షల దృష్ట్యా ఆయా కేంద్రాల పరిధిలోని తహసీల్దారులు, ఎస్సైలు మంగళవారం నుంచే వాటిని తనిఖీ చేసి మౌలిక సదుపాయాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా నివృతి చేసేందుకు ఆరచవతీతీచఓ కార్యాలయంలో మంగళవారం నుంచే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేసేలా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా 08592 - 281275, 9502023072 నంబర్లతో కమాండ్ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని ఆర్ఐఓ తెలిపారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీ రామారావు

భావితరాల భవిష్యత్తు కోసమే సీఎం చంద్రబాబు పోరాటం

18 నెలల్లో అద్దంకికి రూ.90 కోట్లతో రోడ్లు

రాబోయే 30 ఏళ్లు ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తున్నాం

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 19)

ప్రస్తుతం అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలకు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు ఆద్యుడని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సోమవారం అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. కొప్పరం, పత్తేపురం గ్రామాల్లో నందమూరి తారక రామారావు విగ్రహాలను ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ అనంతరం కొప్పరం గ్రామంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విగ్రహావిష్కరణల అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ వరి అన్నం తినే పరిస్థితులు లేని రోజుల్లో పేదవాడు కూడా సంతృప్తిగా భోజనం చేయాలనే ఆలోచనతో కిలో బియ్యం రెండు రూపాయిలకు పథకాన్ని ఎన్టీ రామారావు ప్రారంభించారని వెల్లడించారు. అదే విధంగా తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు పక్కా ఇళ్లు, విద్యార్థులకు గురుకుల పాఠశాలలు వంటి పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయాయని గుర్తు చేశారు. ఇటువంటి ఎన్నో సంక్షేమ పథకాలను అనంతర కాలంలో దేశంలోని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయని స్పష్టం చేశారు. తెలుగోడి ఆత్మ గౌరవం కోసమే ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే, సీఎం చంద్రబాబు నాయుడు తెలుగు వారి కీర్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కొనియాడారు. భావి తరాల భవిష్యత్తు కోసమే చంద్రబాబు అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. ఉద్యోగాల కోసం ఆంధ్రప్రదేశ్ యువత బెంగళూరు, హైదరాబాద్ కు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రాష్ట్ర యువతకు ఇక్కడే ఉద్యోగాలు రావాలనే తపనతోనే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడుల కోసం సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గుడిపాడు, కుందర్తి గ్రామాల పరిధిలో రైతుల సహకారంతో వెయ్యి ఎకరాలు తీసుకుని విండ్ ఎనర్జీ మానిఫ్యాక్చరింగ్ హబ్ తో పాటు సోలార్ ప్యానల్ తయారీ పరిశ్రమలను ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి పెద్ద పరిశ్రమలు ఏర్పాటు అయితే అద్దంకి పరిసర ప్రాంతాల యువతకు కొంతమేర ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలపడంతో పాటు అద్దంకి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కూడా సీఎం చంద్రబాబు వల్లే జరిగిందన్నారు.


**రోడ్ల నిర్మాణంతో మౌలిక వసతుల ఏర్పాటు.....** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలోనే అద్దంకి నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.90 కోట్లతో వివిధ రహదారుల నిర్మాణం చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని ఆయన విమర్శించారు. అద్దంకి నియోజవర్గానికి మరో 30 ఏళ్లు ఎటువంటి ఇబ్బందులూ లేని విధంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 100కిపైగా గ్రామాల్లో అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని, 7 సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా చేపడుతున్నామన్నారు. వైద్య పరమైన ఇబ్బందులను తొలగించడానికి నియోజకవర్గం మొత్తం 30 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.10 కోట్లు నిధులు కూడా మంజూరు చేశారని మంత్రి చెప్పారు. కూటమి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పింఛన్లను పెంచడంతో పాటు వైసీపీ ప్రభుత్వం అర్థంతరంగా నిలిపి వేసిన లక్షన్నర వితంతు పెన్షన్లను ఒకేసారి మంజూరు (తరువాయి 4లో...)

4

# పండగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 19)




పరిశ్రమల స్థాపనలో యూనిట్‌ల లబ్ధిదారులకు ప్రభుత్వ రాయితీ విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రకటించారు. పరిశ్రమల జిల్లాస్థాయి అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 48 మంది లబ్ధిదారులకు రూ.2.76 కోట్ల రాయితీ ఇవ్వడం పై జిల్లా కలెక్టర్ ఆమోదముద్ర వేశారు. ప్రతి ఇంటికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రావాలని కలెక్టర్ కోరారు. ఇందుకోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పిఎంఈజిపి కింద 118 దరఖాస్తులు రాగా 29 యూనిట్లను గ్రౌండింగ్ చేశామన్నారు. మిగిలినవి త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ విధానంలో 32 యూనిట్లకు దరఖాస్తులు రాగా 20 యూనిట్లకు అన్ని అనుమతులు ఇచ్చామన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో రూ.198 కోట్లతో సోలార్ సెల్ మాడ్యులర్ యూనిట్ ను జైట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించనుందని కలెక్టర్ చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ప్రాజెక్ట్ ఏర్పాటుతో 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. తక్షణమే 33 కెవి విద్యుత్తు లైన్లు, రహదారుల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేమూరు నియోజకవర్గ అమర్తలూరు మండలంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అలాగే నిజాంపట్నం, రేపల్లె, చీరాల మండలాలలో పరిశ్రమల పార్కు ఏర్పాటు పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. మార్టూరు, రేపల్లె బాపట్ల ప్రాంతాలలో పరిశ్రమల పార్కు ఏర్పాటుకు స్థలం గుర్తించాలని తెలిపారు. పరిశ్రమల ప్రోత్సాహంతో ప్రజల ఆర్థిక స్థితిగతులలో మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం వై రామకృష్ణ, ఏపీఐఐసీ జడ్ఎం నరసింహారావు, నాబార్డ్ డీడీఎం రవికుమార్, కమిటీ సభ్యులు ఆర్టీవో పరంధామరెడ్డి, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, భక్తవత్సలం, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనలో యూనిట్‌ల లబ్ధిదారులకు ప్రభుత్వ రాయితీ విడుదల

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 19)



పరిశ్రమల స్థాపనలో యూనిట్‌ల లబ్ధిదారులకు ప్రభుత్వ రాయితీ విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రకటించారు. పరిశ్రమల జిల్లాస్థాయి అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 48 మంది లబ్ధిదారులకు రూ.2.76 కోట్ల రాయితీ ఇవ్వడం పై జిల్లా కలెక్టర్ ఆమోదముద్ర వేశారు. ప్రతి ఇంటికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రావాలని కలెక్టర్ కోరారు. ఇందుకోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పిఎంఈజిపి కింద 118 దరఖాస్తులు రాగా 29 యూనిట్లను గ్రౌండింగ్ చేశామన్నారు. మిగిలినవి త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ విధానంలో 32 యూనిట్లకు దరఖాస్తులు రాగా 20 యూనిట్లకు అన్ని అనుమతులు ఇచ్చామన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో రూ.198 కోట్లతో సోలార్ సెల్ మాడ్యులర్ యూనిట్ ను జైట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించనుందని కలెక్టర్ చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ప్రాజెక్ట్ ఏర్పాటుతో 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. తక్షణమే 33 కెవి విద్యుత్తు లైన్లు, రహదారుల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వేమూరు నియోజకవర్గ అమర్తలూరు మండలంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అలాగే నిజాంపట్నం, రేపల్లె, చీరాల మండలాలలో పరిశ్రమల పార్కు ఏర్పాటు పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. మార్టూరు, రేపల్లె బాపట్ల ప్రాంతాలలో పరిశ్రమల పార్కు ఏర్పాటుకు స్థలం గుర్తించాలని తెలిపారు. పరిశ్రమల ప్రోత్సాహంతో ప్రజల ఆర్థిక స్థితిగతులలో మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం వై రామకృష్ణ, ఏపీఐఐసీ జడ్ఎం నరసింహారావు, నాబార్డ్ డీడీఎం రవి కుమార్, కమిటీ సభ్యులు ఆర్టీవో పరంధామరెడ్డి, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, భక్తవత్సలం, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## ప్రజా ఫిర్యాదుల పై తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 48 ఫిర్యాదులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)**

జిల్లా ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం అందించాలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ వివి రమణ కుమార్, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ సమస్యలకు సంబంధించిన వ్రాతపూర్వక అర్జీలను పోలీస్ అధికారులకు అందించి, వారియొక్క సమస్యలను వివరించారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖా ముఖీగా మాట్లాడి, వారి ఫిర్యాదుల నేపథ్యాన్ని తెలుసుకొని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశా లకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, కొండేపి సీఐ సోమశేఖర్, సంతమాగులూరు సీఐ టి వెంకట్రావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుంచే పార్టీ పటిష్ఠతకు "అన్నా" అడుగులు

### పార్టీ గ్రామ కమిటీలకు శ్రీకారం

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 19)**




2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం, వైఎస్సార్ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మరో అడుగు ముందుకేశారు. కూటమి



ప్రభుత్వ వరుస వైఫల్యాల నేపథ్యంలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తూనే, గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చేసుకున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో వైయసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని తాడివారిపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని, గ్రామస్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదే విధంగా తాడివారిపల్లి గ్రామానికి సంబంధించిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తూ, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మంత్రి స్వామి కలిసిన ఎస్సీ కమిషన్ సభ్యుడు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 19)**

సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు డాక్టర్ పాకనాటి గౌతమ్‌రాజ్, ఏపీ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారు చర్చించారు.

# ఇంటర్ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లు

*జిల్లాలో పరీక్షల నిర్వహణ ఇలా...*

ప్రకాశం, మార్కాపురం జిల్లాలను ఉమ్మడిగానే పరిగణనలోకి తీసుకొని ఈ పరీక్షలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు జరుగుతాయి. జనరల్ ప్రాక్టికల్స్ కోసం 99 సెంటర్లు, ఒకేషనల్ ప్రాక్టికల్స్ కోసం 34 సెంటర్లను ఏర్పాటు చేశారు. ప్రాక్టికల్స్ పరీక్షలు నాన్ - జంబ్లింగ్ విధానంలో జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రాక్టికల్స్ ఉంటాయి. ఒకేషనల్ ప్రాక్టికల్స్ కోసం మొదటి సంవత్సరం 1939 మంది, రెండవ సంవత్సరం 1665 మంది హాజరవుతారు. జనరల్ ప్రాక్టికల్స్ విభాగంలో మొదటి ఏడాది ఏమీ ఉండవని, రెండవ ఏడాది 9956 మంది హాజరవుతారని అధికారులు తెలిపారు.



మొత్తంగా ప్రాక్టికల్స్ పరీక్షలకు 13,560 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పబ్లిక్ పరీక్షల కోసం 67 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. మొదటి సంవత్సరం పరీక్షలకు జనరల్ కేటగిరీలో 18,712 మంది, ఒకేషనల్ కేటగిరీలో 1770 మంది హాజరవుతారు. రెండవ సంవత్సరం పరీక్షలకు జనరల్ కేటగిరీలో 20,735 మంది, ఒకేషనల్ కేటగిరీలో 1539 మంది హాజరవుతారు. మొత్తంగా పబ్లిక్ పరీక్షలను 42,756 మంది విద్యార్థులు రాస్తారు. ఈ దృష్ట్యా పరీక్షల నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డీఈఓ రేణుక, ఆర్టీసీ సూపరింటెండెంట్ ఫణి కుమార్, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, డిఎస్పీ రమణ కుమార్, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీ రామారావు

చేశామని ఆయన చెప్పారు. గ్రామాల్లో గ్రూపులు లేకుండా అందరూ కలసి ఉండాలని మంత్రి గొట్టిపాటి స్థానిక నేతలకు, కార్యకర్తలకు సూచించారు. అందరూ కలసి ఉంటేనే పార్టీ కూడా బలంగా ఉంటుందన్నారు.
కార్యక్రమంలో టీడీపీ నేతలతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.





## పరిశ్రమల స్థాపనలో యూనిట్‌ల లబ్ధిదారులకు ప్రభుత్వ రాయితీ విడుదల



# దళిత సర్పంచ్‌ను అవమానించిన కేసులో అగ్రకుల ముద్దాయిలను అరెస్టు చేయాలి

### దారా అంజయ్య డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)**

దళిత మహిళా సర్పంచ్‌ను అవమానించి లక్షల రూపాయలు ఫ్రాడ్ చేశారని ఆరోపించిన అగ్రకుల ముద్దాయిలను అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు. స్థానిక సమితి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో దారా అంజయ్య మాట్లాడుతూ నాగులుప్పలపాడు మండలం చేరువనుప్పలపాడు గ్రామానికి చెందిన దళిత మహిళా సర్పంచి మేడికొండ చెన్నమ్మ ఆమె కుమారుడు మురళి కలసి25 లక్షల రూపాయలు పంచాయతీ నిధులు ఫ్రాడ్ చేశారని టి అగ్రహారం గ్రామానికి చెందిన జాగర్లమూడి హరిబాబు, పొద శ్రీధర్ లు ఆరోపించారు. ఈ ఘటన గత డిసెంబర్ నెల 16వ తేదీన చేరువ నొప్పులపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది. ఆరోజు పంచాయితీ సమావేశం ముగిసిన తర్వాత సర్పంచి కుమారుడు మేడికొండ మురళి తన స్నేహితులైన పలతోటి ఆంజనేయ ప్రసాద్, కాటుకూరి డేవిడ్, కందుల కృష్ణ బాబు, ఎర్రమాల శివ తదితరులు మాట్లాడుకుంటున్నారు. అంతట సర్పంచి సర్పంచి కొడుకు ఇద్దరు కలిసి జనాలను మోసం చేసి 25 లక్షల రూపాయలు పంచాయితీ నిధులు అక్రమంగా దిగమింగారని పెద్ద పెద్దగా కేకలు వేసి అవమానించారు. ఆరోపణలు చేయటం కాదు నిరూపించాలని జాగర్లమూడి హరిబాబు పొద శ్రీధర్ లను సర్పంచి కుమారుడైన మేడికొండ మురళి ప్రశ్నించాడు. కులం తక్కువ నా కొడకల్లారా మీకు మేము సమాధానం చెప్పాలంటరా అంటూ మురళితో పాటు పక్కనే ఉన్న అతని స్నేహితులను కూడా బెదిరించారు. మా



ముందు నిలబడటానికి అర్హత లేని మాలోళ్ళు రిజర్వేషన్ ద్వారా పదవుల్లోకి వచ్చి మా ముందు కుర్చీలో కూర్చొని పో జులు పెడుతున్నారంటూ బహిరంగంగా అందరి ముందు దళిత సర్పంచి చెన్నమ్మను ఆమె కుమారుడు మురళిని అవమానించారు. గతంలో చేరువానుప్పులపాడు ఆవాస గ్రామమైన టి అగ్రహారం కు చెందిన పొద శ్రీధర్, పంచాయితీ నిధులతో నడిచే వాటర్ ప్లాంట్ నిర్వహణ తాను చెప్పిన వాళ్లకు ఇవ్వాలని ఒత్తిడి చేశారు. కానీ మెజారిటీ గ్రామస్తుల నిర్ణయం మేరకు అగ్రకులానికి చెందిన తెలుగుదేశం పార్టీ విధేయుడైన పరిటాల శ్రీనివాసరావుకు వాటర్ ప్లాంట్ నిర్వహణ దళిత మహిళా సర్పంచ్ ఇచ్చారు. తన మాట చెల్లుబాటు కాలేదని ఉప సర్పంచ్ అయిన జాగర్లమూడి పద్మావతి భర్త హరిబాబు దళిత మహిళ సర్పంచి మీద ఆమె కుమారుడు మేడికొండ మురళి మీద కక్ష పెంచుకున్నాడు.

అలాగే పొద పవన్ కుమార్ అనే వ్యక్తి గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే గ్రాండ్ కింద తెచ్చుకున్న పనికి పంచాయతీ తీర్మానం ఇవ్వద్దని చేసిన ఒత్తిడిని లెక్కచేయక దళిత మహిళ సర్పంచి పొద పవన్ కుమార్ కే గ్రామ అభివృద్ధి కోసం తీర్మానం ఇచ్చారనే కక్షతో జాగర్లమూడి హరిబాబు పొద శ్రీధర్లు దళిత మహిళ సర్పంచి కుటుంబంపై ద్వేషం పెంచుకున్నారు. గత నెల డిసెంబర్ 16వ తేదీన సర్పంచి కార్యాలయం ముందు జనాలను మోసం చేసి పంచాయతీ నిధులు 25 లక్షలు రూపాయలు కాజే సిందని బహిరంగంగా అసత్య ప్రచారం చేస్తూ అవమానిస్తూ మహిళా సర్పంచి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన అగ్ర కులానికి చెందిన జాగర్లమూడి హరిబాబు, పొద శ్రీధర్ల పై ఈనెల 6వ తేదీన నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్లో 4/26 ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయిందన్నారు. కావున ఈ కేసు విచారణ చేస్తున్న ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు దళిత మహిళా సర్పంచును అబండాలు వేసి అవమానించిన అగ్ర కుల ముద్దాయిలను అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు.

# బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యం

## పోలీస్ గ్రీవెన్స్‌కు 37 ఫిర్యాదులు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 19)**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా మార్కాపురంలో జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు సోమవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నూతన జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదే విధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంభందిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల విశ్వాసం పెంపొందించడమే కాకుండా బాధితులకు తక్షణ సహాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, మార్కాపురం సిఐ సుబ్బారావు, త్రిపురాంతకం సీఐ అసం, గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్, పొదిలి సీఐ రాజేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసినా, నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా కఠిన చర్యలు








(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 19)

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కనిగిరి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసినా, నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా కఠిన చర్యలు తప్పవని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణంలోని వర్తక, వ్యాపార సముదాయాల యజమానులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అమ్మిన, నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి, దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. టీ దుకాణదారుల యజమానులందరూ పేపర్ మరియు ప్లాస్టిక్ వాడకుండా పింగాణి, గాజు గ్లాసులను వాడాలన్నారు. టీ కప్పులు, ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ప్రతిరోజు అన్ని కూరగాయల దుకాణాలు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. దుకాణదారులు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా తమ హద్దులోని సామాన్లు పెట్టుకోవాలన్నారు. దుకాణ యజమానులందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దుకాణాల నుండి ఉత్పన్నమయ్యే చెత్తను దుకాణాల ముందు ఏర్పాటు చేసుకొనిన చెత్త బుట్టల యందు వేయాలన్నారు. పురాపాలకసంఘం ట్రాక్టర్ వచ్చినప్పుడు, పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించి, రోడ్లపై చెత్త సామాగ్రి వేసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే, సదరు యజమానులపై మున్సిపల్ చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ శానిటరి సెక్రెటరీలు, దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ పై ఒకరోజు శిక్షణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)

ప్రకాశం జిల్లాలోని వైద్యాధికారులకు రిమ్స్ హాస్పిటల్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ మీద ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా హెచ్‌పివి వ్యాక్సిన్ మీద అదేవిధంగా అన్ని వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ మీద వైద్యాధికారులకు అవగాహన కల్పించి ప్రతి శిశువు కూడా ఏ ఒక్క వ్యాక్సిన్ మిస్ కాకుండా అందించే బాధ్యతను అందరూ సమీక్షతో నిర్వహించాలని శిక్షణ కార్యక్రమంలో ఆదేశించడం అయినది ఈ శిక్షణా కార్యక్రమంలో గౌరవ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హాజరై వైద్యధికారులందరికి కూడా ఈ యొక్క శిక్షణ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించి ప్రతి వైద్యాధికారి వారి పరిధిలోని అందరూ శిశువులకు వారి వయసు ప్రకారం ప్రతినెల విధిగా వ్యాఖ్యలు అందించాలని వ్యాక్సిన్ వేసిన తరువాత ఏఎన్ఎంలు వారి యొక్క ట్యాబ్ నందు ఆర్సిహెచ్ పోర్టల్ లో వ్యాధి నిరోధక టీకాలను కచ్చితంగా అప్లోడ్ చేయాలని వివరించడమైనది అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ఇచ్చినటువంటి ఎంసీపీ కార్డులందు ఈ యొక్క వ్యాధి నిరోధక టీకాల వివరములను ఎప్పటికప్పుడు నమోదు చేయవలసిందిగా ఆదేశించడం అయినది ప్రతి బుధవారము, శనివారం జరుగు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ముందుగా ప్రజలందరూ కూడా వారి యొక్క శిశువులకు టీకా వేస్తున్నాము ఏ జబ్బు రాదు అనే విషయాన్ని కచ్చితంగా తెలియజేయవలసిందిగా ఆదేశించడం అయినది అదే విధంగా తరువాతి నెలలో తర్వాత నెలలో ఏ విధం ఎప్పుడు వ్యాక్సిన్ వేస్తారనే విషయంలను ప్రజలకు తెలియజేయవలసిందిగా ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమం ప్రజల సిబ్బంది అందరూ కూడా ఖచ్చితంగా సమయపాలన పాటించి శిశువులందరికి అందించవలసిన అన్ని వ్యాధి నిరోధక తేకాలను సకాలంలో అందించి శిశు మరణాలను నివారించవలసిందిగా ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా వ్యాధి నివాక టీకాల అధికారి డాక్టర్ కమల శ్రీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైద్యాధికారులకు వారు పాటించవలసిన నియమ, నిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భగీరది యన్‌సిడి నోడల్ అధికారి పాల్గొన్నారు.

## తాడివారిపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం తక్కువ ప్రీమియంతో పశు బీమా





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 19)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు తర్లుపాడు మండలంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ శిబిరాలునిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం (జనవరి 19) తాడివారిపల్లి గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులు, సన్నజీవాల కాపరులు తమ జీవాల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లేగ దూడలు, పశువులు, గొర్రెలు మరియు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు తాగించారు. గర్భకోశ వ్యాధులు కలిగిన పశువులను గుర్తించి, వాటికి తగు చికిత్స అందించారు. ఈ ఒక్క రోజే గ్రామంలోని 37 పశువులు, దూడలకు, 2540 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందజేశారు. రైతులకు పశు బీమా పథకం గురించి డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి వివరంగా అవగాహన కల్పించారు. ఒక్కసారి ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల వరకు బీమా వర్తిస్తుందని, ఒక రేషన్ కార్డుపై ఏడాదికి 10 పశువులు, 100 గొర్రెలు, మేకలకు బీమా చేయించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం 85% సబ్సిడీని భరిస్తుండగా, లబ్ధిదారులు చాలా తక్కువ మొత్తం చెల్లించాల్సి ఉంటుందన్నారు. మేలు జాతి పశువులు (రూ.30 వేల బీమా) లబ్ధిదారుని వాటా కేవలం రూ.288 (ప్రభుత్వం రూ.1632 భరిస్తుంది). నాటు జాతి పశువులు (రూ.15 వేల బీమా) లబ్ధిదారుని వాటా కేవలం రూ.144 (ప్రభుత్వం రూ.816 భరిస్తుంది). గొర్రెలు, మేకలు (రూ.6 వేల బీమా) లబ్ధిదారుని వాటా కేవలం రూ.27 (ప్రభుత్వం రూ.153 భరిస్తుంది). రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే లాభసాటి పాడి పరిశ్రమ, యాజమాన్య పద్ధతులపై రైతులకు మెలకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ బి త్రినాథ్‌రెడ్డి, నాగేండ్లముడుపు ఏహెచ్ఓ జి పుణ్యవతి, గ్రామ రైతులు, సన్న జీవాల కాపరులు పాల్గొన్నారు.

## షాదిక్ భాషా, గోపిశెట్టి సుబ్బారావులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలి

### ఎంఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, ఐక్య వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ చప్పిడి వెంగళరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)

సోమవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ గ్రీవెన్సీలో కొమ్ము సుజన్ మాదిగ, డాక్టర్ చప్పిడి వెంగళరావులు కలెక్టర్‌ను కలసి షాదిక్ భాషా, గోపిశెట్టి సుబ్బారావులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కొనకనమిట్ల మండలం వింజవర్తిపాడు గ్రామ సర్వే నెంబర్ 47-1,2,3 లో 4.20 ఎకరాల భూమి దళిత మహిళ తుమ్మ బాలకుమారికి జీవనోపాధి నిమత్తం ప్రభుత్వం డీకే పట్టా, పట్టాదారు పాస్‌పుస్తకం, 1బి అడంగలు ఇవ్వడం జరిగింది. ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోపిశెట్టి సుబ్బారావు, భాషాలు బాలకుమారి పొలం ఆక్రమించగా, జిల్లా కలెక్టర్‌ను కలసి విన్నవించుకుంది. జిల్లా కలెక్టర్ కొనకనమిట్ల తహసీల్దార్ కి ఆదేశాలు ఇవ్వగా, తహసీల్దార్ తుమ్మా బాలకుమారి పొలమునకు హద్దుదారులకు నోటీసులు జారీచేసి, వింజవర్తిపాడు గ్రామ వీఆర్వో, సర్వేయర్ ద్వారా రీ సర్వే చేయించి కొలిపించి హద్దురాళ్లు వేయించి, వీఆర్వో, సర్వేయర్ రిపోర్ట్స్ తీసుకొని తహసీల్దార్ బాలకుమారికి 11.11.2025న ఎండార్స్ మెంట్ ఇచ్చారు. కొనకనమిట్ల మండలం గొట్లగట్టు గ్రామ ముస్లిం కాపురస్తులు ఆర్ఎంపీ వైద్యులు ప్లాట్ల బ్రోకర్ షాదిక్ భాష బాలకుమారి ఆమె భర్తను పొలం రియల్ ఎస్టేట్ వ్యాపారి గోపిశెట్టి సుబ్బారావుకి అమ్మాలని వారిరువురును పొదిలి వచ్చి సంతకాలు చేసి, వారిచ్చింది తీసుకెళ్లమన్నాడు. కాదు, కూడదు అంటే పావలా కూడా రాదని, పొలందున్నుకోలేరని, మార్కాపురం ఎమ్మెల్యే పిఏ చేత చీమకుర్తి సీఐకి చెప్పించి బొక్కలో వేయించి కొట్టిస్తానని, ఫోన్‌లో కులం పేరుతో దూషిస్తూ బెదిరించుచూ అతని పై, అతనికి సహకరిస్తున్న గోపిశెట్టి సుబ్బారావు పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి, బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ని దళిత సంఘాల ఐక్య వేదిక, మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో సుజన్ మాదిగ, డాక్టర్ చప్పిడి వెంగళరావులు విన్నవించారు. సంబంధిత భాద్యుల పై చర్యలు తీసుకొని న్యాయం చేస్తారని హామీ యిచ్చారు. కలెక్టర్‌ని కలసిన వారిలో మాల, మహానాడు నాయకులు వేమా బాలకోటి, మట్టిగుంట రామాంజి, దళిత నాయకులు లక్కెపోగు వెంకటరావు, మేడికొండ విద్యాసాగర్, బాధితురాలు బాల కుమారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 19)

ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. ఆమేరకు పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిందన్నారు. సాధారణ ఇంటర్మీడియట్ పరీక్షలకు 9,289 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 9,108 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరవుతారన్నారు. ఒకేషనల్ ఇంటర్మీడియట్ పరీక్షలకు 455 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 440 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరవుతారన్నారు. మొదటి, రెండు సంవత్సరాలకు కలుపుకొని మొత్తంగా 19,292 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 36 పరీక్ష కేంద్రాలను ఎంపిక చేశామని, ఒకేషనల్ పరీక్షలకు 11 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాలవద్దకు ఆర్టీసీ బస్సులు నడపాలని కలెక్టర్ ఆదేశించారు. అర్థగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు వెళ్లేలా బస్సుల షెడ్యూల్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణలో సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలకు సంబంధించి ఏదైనా సమాచారం కొరకు 90007 97779 నెంబర్ కు కాల్ చేయవచ్చన్నారు. ప్రశ్నాపత్రాల భద్రత కొరకు చీరాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా కన్వీనర్ జి కె జబీర్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 41 రోజుల వాసవి మాత మాల దీక్ష పూర్తి చేసిన ఆర్యవైశ్యులు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 19)



బద్వేల్ పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్యులు 41 రోజుల పాటు వాసవి మాత అమ్మవారి మాల దీక్షను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. దీక్ష పూర్తి సందర్భంగా సోమవారం తెల్లవారుజామున ప్రత్యేక ఇరుముడులతో పెనుగొండలో వెలసిన వాసవి మాత అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక





వాహనంలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాల దీక్షాపరులు సురక్షితంగా పెనుగొండకు చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి శాల నుంచి ప్రత్యేక హారతులతో బయలుదేరిన దీక్షాపరులు "జై వాసవి.. జై జై వాసవి" అనే నినాదాలు చేస్తూ భక్తి పరవశంతో ప్రత్యేక బస్సులో పెనుగొండకు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వాసవి మాత ఆశీస్సులు పొందారు.

# ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కంభం చెరువు కట్ట పై అవగాహన కార్యక్రమం

## చెరువుకట్టను శుభ్రంగా ఉంచడం అందరి భాద్యత





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 19)
జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కంభం చెరువు కట్టపై బైకర్లు, సందర్శకులకు అవగాహన మరియు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడపాలని కోరారు. అలాగే కంభం చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటించాలని, చెత్త చెదారం వేయకుండా శుభ్రంగా ఉంచాలని, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదు అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని ప్రజలకు, పర్యాటకులకు అవగాహన కల్పించారు.

# సరైన వాహన పత్రాలు లేని వాహనదారులకి జరిమానా





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 19)
ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో కందుకూరు డీఎస్పీ బాల సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో కందుకూరు సీఐ అన్వర్ బాషా, గుడ్లురు సీఐ మంగారావు ఆధ్వర్యంలో కందుకూరు మండలంలోని టిడ్కో గృహ సముదాయంలో సుమారు 80 మంది పోలీస్‌లతో 5 సోదా బృందాలను, మరో 6 కటాఫ్ బృందాలను ఏర్పాటు చేసి సుమారు 443 గృహాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పద వ్యక్తులని తనీఖీ చేసి వారి వద్ద నుండి సరైన పత్రాలు చూపించని 91 ద్విచక్రవాహనాలను, 2 ఆటోలను, 2 కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం గృహ సముదాయంలోని ప్రజలతో మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలా గురించి డీఎస్పీ కందుకూరు సీఐలు చైతన్య పరిచారు, తదుపరి మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వాదీనం చేసుకున్న వాహనాల పత్రాలను పరిశీలించి సవ్యంగా ఉన్న వాహనాలను యజమానులకి తిరిగి అప్పగించడమైనది. సరైన వాహన పత్రాలు లేని వాహనదారులకి జరిమానా విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లురు, వలేటివరపాలెం, లింగసముద్రం, కొండపి, పొన్నలూరు, మర్రిపూడి పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సబ్ డివిజన్‌లోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 20 ఏళ్ల తర్వాత ఖబరస్థాన్‌కు మోక్షం

## విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## నాడు చిట్టడివి....నేడు క్లీన్

## హర్షం వ్యక్తం చేస్తున్న ముస్లిం కుటుంబాలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 19)
ఇదిగో మా సమస్య, మా ఇబ్బందులు ఇవి...అని ఎవరైనా చెబితే చాలు. వెంటనే స్పందించే గుణం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుది అన్నారు. అధికారులకు పరిష్కార మార్గాన్ని చూపించి, పని పూర్తయ్యే వరకు మరిచిపోయే వ్యక్తి కాదు ఆయన. కందుకూరు పట్టణంలోని 6 వ వార్డులో ముస్లిం సోదరులు అంత్యక్రియలు నిర్వహించుకునే ఖబరస్థాన్ మొత్తం పిచ్చి చెట్లతో నిండిపోయి, చిట్టడివిలాగా ఉన్న కారణంగా... అంత్యక్రియలకు అనేక ఇబ్బందులు ఎదురవుతుండేవి. కనీసం లోపలికి నడిచి వెళ్లే దారి కూడా సక్రమంగా లేని పరిస్థితి. ఈ నేపథ్యంలో వారం క్రితం ఖబ్రస్తాన్ కమిటీ సభ్యులు 6వ వార్డు ముస్లిం నేతలు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారిని కలిసి ఖబరస్థాన్ దుస్థితిని ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. 20 సంవత్సరాల నుంచి తాము ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వివరించారు. ముస్లిం సోదరుల వినతిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఖబరస్తాన్ ను వెంటనే బాగు చేయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదే రోజు జేసీబీ పని మొదలుపెట్టింది. వారంలోపే ఆ ప్రదేశం అంతా పరిశుభ్రంగా మారింది. ఎమ్మెల్యే చొరవకు, ఆయన వేగంగా స్పందిస్తున్న తీరుకు ఖబరస్తాన్ పని ప్రత్యక్ష సాక్ష్యం. ఆ అల్లాహ్ ఎమ్మెల్యే నాగేశ్వరరావు చల్లగా చూడాలి అని ముస్లిం కుటుంబాలు నిండు మనసుతో దీవిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఖబ్రస్తాన్ కమిటీ మరియు వీబా కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ హమీద్, షేక్ ముస్తఫా, సయ్యద్ అహ్మద్, షేక్ సందాని, షేక్ సలీం, నసీర్ మౌలానా, సయ్యద్ ఆరిఫ్ ఉద్దీన్, టిడిపి ముస్లిం నాయకులు సయ్యద్ అష్మతుల్లా, షేక్ మున్న, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్ సయ్యద్ అహ్మద్ బాషా, సయ్యద్ నసిర్, షేక్ బాషా, షేక్ గౌస్ బాషా, షేక్ ఫాజిల్, షేక్ నాయబ్ రసూల్, షేక్ రెహమాన్ పాల్గొన్నారు.









# పీఆర్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

## రూ.46 కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డు నిర్మాణం

## హెల్త్ క్లినిక్ పనులు తక్షణమే చేపట్టాలి



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జనవరి 19)
గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా, ప్రజా అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.46 కోట్ల వ్యయంతో రోడ్ల , సైడ్ డ్రైన్లు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చేపట్టిన ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి జియోట్యాగింగ్ ప్రక్రియను రెండు రోజులలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ప్రజలకు అత్యవసరంగా అవసరమైన హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. నిర్మాణానికి స్థలం లేని గ్రామాల్లో వెంటనే స్థల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అన్ని అభివృద్ధి పనులు మార్చి 15లోగా పూర్తయ్యేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ పెంచాలని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పనులకు ప్రాధాన్యం ఇచ్చి వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం ఎమ్మెల్యే ఏలూరి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గ్రామస్థులు తెలిపిన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. పలు సమస్యలను ఆయా శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ ఆదినారాయణ, ఏఈలు దాసు, శాస్త్రి, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులకు సహాయపడేవారిని రహ్ వీర్ లను ప్రోత్సాహించాలి

## జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరంధామరెడ్డి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 19)
రోడ్డు ప్రమాద బాదితులకు సహాయం చేసేవారిని ఇబ్బందులకు గురిచెయ్యకుండా, వారిని ప్రోత్సహించాలని, హాస్పిటల్ సిబ్బందిని జిల్లా రవాణాశాఖ అధికారి టికె పరంధామరెడ్డి కోరారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం బాపట్ల మరియు చీరాల ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద రవాణా శాఖ అధికారులు హాస్పిటల్ సిబ్బందికి "రహ్ వీర్" ల రక్షణ గురించి వివరించారు. ఈ సందర్భంగా పరంధామరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులకు సహాయపడేవారిని రహ్ వీర్‌లుగా గుర్తిస్తారని, వారిని బాధితులను హాస్పిటల్ నందు చేర్పించే సమయంలో ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా ఉండేదుకు మోటార్ వాహనముల చట్టము సెక్షన్ 134 ఎ ద్వారా రక్షణ కల్పించబడినదని తెలిపారు. హాస్పిటల్ సిబ్బంది గాని, పోలీస్ వారు గాని రహ్ వీర్ లను, వారు స్వచ్ఛందంగా తెలియ జేస్తే తప్ప, పేరు చిరునామా తెలుపమని వత్తిడి చెయ్యరాదని, వారు బాధితులను హాస్పిటల్ నందు చేర్చిన వెంటనే అచ్చటి నుండి వెళ్లిపోవుటకు ఎటువంటి అభ్యంతరం పెట్టరాదని తెలిపారు. రహ్ వీర్ లకు రూ. 25 వేలు నగదు బహుమతి కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ విషయాలను తెలియచేసే గోడ పత్రికలను ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు మరియు సిబ్బంది బాపట్ల మరియు చీరల లో గల వివిధ హాస్పిటల్స్ నందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి. రంగారావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్, బి. కిషోర్ బాబు, కె, రవినాయక్, మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.










# యోగి వేమన 101వ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 19)
అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలో యోగి వేమన 101వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యోగి వేమన శతకం తెలుగు సాహిత్యంలో కీర్తి కిరీటమని, వేమన పద్యాలు సమాజానికి దిశానిర్దేశం చేశాయని, 17వ శతాబ్దంలోనే సామాజిక అసమానతలపై పద్యాలతో చైతన్యం తీసుకొచ్చిన సహజ కవిగా వేమనకు నివాళులు అర్పించారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు గడి పుల్లమ రాజు వేమనను సామాజిక విప్లవకవిగా కొనియాడారు. అఖిలభారత రెడ్డి సంఘం క్యాలెండర్ల ఆవిష్కరించారు సంఘం నాయకులు, విశ్రాంత ఉద్యోగులు, వివిధ రాజకీయ, సామాజిక నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగివేమనకు నివాళులర్పించిన ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)
తెలుగు సాహిత్య, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు వేమన. ఆయన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు పిలుపునిచ్చారు. తెలుగు సాహిత్య, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగివేమన అని జిల్లా ఎస్పీ కొనియాడారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలోని మూఢాచారాల నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త యోగివేమన అని, అత్యంత సరళమైన భాషలో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా నీతి, ధర్మాలను బోధించిన మహనీయుడు వేమన అని అన్నారు. ఆయన సూక్తులు సమాజ మార్పుకు నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తాయని కొనియాడారు. మానవ జీవితానికి సంబంధించిన అనేక నిత్యసత్యాలను తనదైన శైలిలో తేటతెలుగు పదాలతో రచించి, తెలుగువారి హృదయాల్లో చిరస్మరణీయునిగా నిలిచిన ప్రజాకవి యోగివేమన అని తెలిపారు. సమాజంలోని కుల, మత వ్యత్యాసాలు, మూఢనమ్మకాలు, దురాచారాలను వ్యతిరేకించి సమాజానికి నీతి బోధించిన మహనీయుడు వేమన అని అన్నారు.వేమన పద్యాల్లోని జీవిత సత్యాలు నేటి కాలానికి ఎంతో అవసరమని, వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# జనసేన ఆధ్వర్యంలో టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 19)



చీమకుర్తి మండలం పాటిమీదపాలెం గ్రామంలో జనసేన నాయకుడు దర్నాసి చందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, స్వర్గీయ బొమ్మాజీ దానం (రిటైర్డ్ ఐఏఎస్) మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్‌లో విన్నర్స్ గా పాటిమీదపాలెం అంబేద్కర్ యూత్ సాధించగా రన్నర్స్‌గా పల్లమల్లి జట్లు కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంత అవసరమని గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలలో తమ ప్రతిభను చూపించాలని, అదేవిధంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. అనంతరం మొదటి బహుమతి పాటి మీద పాలెం అంబేద్కర్ యూత్ కు రెండో బహుమతి పల్లామల్లి టీంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం ప్రసాద్ , పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, పార్లమెంట్ ఎస్సి సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కూనంనేని లోకేష్, యడ్లపల్లి రాంబ్రహ్మం, నియోజకవర్గ మహిళ అధ్యక్షులు గంగుల శివ పార్వతి, చీమకుర్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు తాతినేని రాము ,మండల సెక్రటరీ ఇస్తార్ల ఏడుకొండలు, ఏఎంసి డైరెక్టర్ కొనిజేటి ధనుష్, సాయి, దరిమడుగు నాగరాజు, యువ పారిశ్రామికవేత్త, జనసేన నాయకులు నూనె వంశీకృష్ణ, ముత్యాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.













# పేదలకు రూ.200 మున్సిపల్ కుళాయి కనెక్షన్లు ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 19)

సుపరిపాలనలో భాగంగా వినుకొండ మున్సిపాలిటీలో పేదలకు రూ.200కి మంచినీటి కుళాయి కనెక్షన్ల పథకం ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా పట్టణంలోని 30వ వార్డ్ సంజయ్ గాంధీ నగర్ లో పేదలకు రూ.200 తాగునీటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పట్టణంలోని 32 వార్డుల్లో 220 కనెక్షన్లు పేదల ఇండ్లకు రూ.200 ఇవ్వటం జరిగిందని, లబ్ధిదారుడు చెల్లించాల్సిన రూ.200 కులాయి కనెక్షన్ ఫీజును శివశక్తి ఫౌండేషన్ చెల్లించడం అభినందనీయమన్నారు. గత వైసిపి పాలనలో పేదలు ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలంటే రూ.10,500 వసూలు చేసే వారిని, పట్టణంలో పేదలు కుళాయి కనెక్షన్ ఫీజు చెల్లించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాము వినుకొండ మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు రూ.200 కుళాయి కనెక్షన్లు ఇచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.


# లక్ష్మీనరసింహస్వామి నూతన పంచాంగ క్యాలెండర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 19)

మండలంలోని వల్లెల వారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిర్వాహకుల ఆధ్వర్యంలో నూతన పంచాంగ క్యాలెండర్‌ను సోమవారం ఆలయ నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని వారిపల్లెలోని శ్రీ పద్మావతి వైద్య మందుల దుకాణంలో నిర్వహించగా, ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్. రమేష్ , శ్రీరామ పుస్తకాలు మరియు శానిటరీ వ్యాపార సంస్థ అధినేత రామ్ లక్ష్మణ్ రాజు, కార్తికేయ మార్ట్ అధినేత సురేష్ రాజు, దర్శి సుబ్బరాజ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి. సత్యనారాయణ, మెదహళ్ల భార్గవ్‌తో పాటు పలువురు ప్రముఖులు, ఆలయ నిర్వాహకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# కరేడు గ్రామంలో స్వర్గీయ సుంకర రామలింగారెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో రాదాడు ఎడ్ల పోటీలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 19)

మండల పరిధిలోని కరేడు



గ్రామంలో ఆదివారం నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా రాదాడు యెడ్ల పోటీలు స్వర్గీయ సుంకర రామలింగారెడ్డి మెమోరియల్ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సౌజన్యంతో జరిగాయి. గెలుపొందిన కరేడు ఎడ్లకు ప్రధమ, ద్వితీయ బహుమతులు రూ.10 వేలు, రూ.8 వేలు, తృతీయ బహుమతి రూ.6 వేలు చాకిచర్ల యడ్లకు, 4వ బహుమతి రూ.4 వేలు చాకిచర్ల ఎడ్లు దక్కించుకున్నాయి. ఈ బహుమతులు టిడిపి సీనియర్ నాయకులు సుంకర చెంచు రామిరెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పశువులకు వైద్య శిబిరం




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 19)

మండలంలోని నాగిరెడ్డిపాలెం, గ్రామంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్య అధికారులు శివరామకృష్ణ ఆరోగ్య శిబిరంలో పశువులకు చూడు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, దూడలకు, మేకలకు, గొర్రెలకు, గేదెలకు నట్ట నివారణ మందులు తాపించారు. పశు వైద్యాధికారులు మాట్లాడుతూ నట్ట నివారణ మందులు తాపించటం వలన జీవాల మరణాలను తగ్గించి, వాటి ఆరోగ్య పరిస్థితి, పెరుగుదలను మెరుగు పరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, కొర్రపాటి సురేంద్ర పశు వైద్య సహాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

# ఒంగోలులో నక్షా సర్వే కార్యక్రమ పురోగతి పరిశీలించిన కేంద్ర బృందం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)

ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో సోమవారం నక్షా సర్వే కార్యక్రమం పురోగతిని కేంద్ర ప్రభుత్వం నియమించిన బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ముందుగా నక్షా కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ సాధించిన పురోగతిని కమిషనర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి సవివరంగా వివరించారు. తదనంతరం కేంద్ర బృందం మారుతి నగర్, ఎన్జీఓ కాలనీ, కొణిజేడు బస్ స్టాండ్ సచివాలయాల పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి, నక్షా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఫారం 14, గ్రౌండ్ ట్రూతింగ్, వెక్టరైజేషన్ ప్రక్రియలను పరిశీలించి పూర్తి స్థాయి సంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ సర్వేను విజయవంతంగా పూర్తిచేసి నివేదిక సమర్పించినందుకుగాను, ఒంగోలు నగర పాలక సంస్థకు రూ.50 కోట్ల నిధులు మంజూరు కానున్నట్లు కేంద్ర బృందం తెలియజేసింది.



కావున, ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలందరూ నక్షా సర్వే కార్యక్రమంలో పాల్గొంటున్న బృందాలకు పూర్తి సహకారం అందించి, వారు కోరిన అవసరమైన పత్రాలను సమర్పించి, నగర సమగ్ర అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో కేంద్ర బృంద అధికారులైన డాక్టర్ బ్రిజేష్ సక్లానీ, నక్ష ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ మాధవి మిషరా, జిఐఎస్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్, ల్యాండ్ రీసోర్స్‌తో పాటు రాష్ట్ర పిఎంయు టీం హెడ్ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ అనిత, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, ఏసిపి సుధాకర్‌రావు, టిపిఓ బాబురావు, టిపిఎస్ రసూల్, డబ్ల్యుపిఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారాన్ని చూపాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారాన్ని చూపాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, జాన్సన్, కళావతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమానికి సంబంధించి ఆన్‌లైన్‌లో వచ్చే అర్జీలను సంబంధిత శాఖల హెచ్‌ఓడిలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్జీదారులకు నిర్ణీత గడువు లోగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో మొత్తం 308 వినతులు రాగా అందులో రెవెన్యూ సంబంధిత అంశాలపై 195 వినతులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విజ్ఞప్తి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 19)**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జాతీయ 14 వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విజ్ఞప్తి చేశారు. స్థానిక సత్యనారాయణపురంలో జాతీయ మహాసభలను పురస్కరించుకొని జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐద్వా 14 వ జాతీయ మహాసభలు ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు హైదరాబాదు నగరంలో జరుగుతున్నాయని తెలిపారు. దేశ నలుమూలల నుండి ఈ మహాసభలకు మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న పోరాటయోధులు, ప్రతినిధులు 1000 మంది హాజరవుతున్నారని తెలిపారు. 25వ తేదీ మహిళల ప్రదర్శన, భారీ బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. నాలుగు రోజులపాటు జరిగే మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళా సంఘం నిర్వహించిన ఉద్యమాలు, పోరాటాలు, ఉద్యమ అనుభవాలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ పిలుపునిస్తారని తెలిపారు. మతం పేరుతో, సనాతన సాంప్రదాయాల పేరుతో నేటికీ సాగుతున్న దురాచారాలు, మహిళలకు సమానత్వాన్ని దూరం చేస్తూ, వంటింటికి పరిమితం చేయాలని మనువాద భావజాలంపై, ప్రజల జీవితాలను దుర్భరం చేస్తున్న కార్పొరేట్ పాలకుల విధానాలపై ఈపాటికే నిర్వహిస్తున్న ఉద్యమాలు, చేపట్టాల్సిన కార్యాచరణ ఈ మహాసభల్లో ప్రధాన చర్చిగా ఉంటుందని తెలిపారు. మహిళలపై జరిగే హింస, దానికి కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు, మహిళల ఉపాధి, మహిళల చాకిరీని పీల్చి పిప్పి చేస్తున్న మైక్రో ఫైనాన్స్, వడ్డీ వ్యాపారం, పొదుపు పేరుతో దోపిడి మొదలైన అంశాలపై ఈ మహాసభల్లో తీర్మానాల కోసం లోతైన చర్చ జరుగుతుందని తెలిపారు. ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ మహిళా సంఘం ఆధ్వర్యంలో మద్యం, మత్తు పదార్థాల వలన వచ్చే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు, మద్యం షాపులు తొలగించాలని అనేక చోట్ల ఉద్యమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వాలు మద్యం మత్తు పదార్థాలు నిర్వహణకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. పాలకుల విధానాల వల్ల కుటుంబాల్లో వస్తున్న సమస్యలపై కౌన్సిలింగ్ కేంద్రాల నిర్వహిస్తున్నామని, బాధితులకు అండగా ప్రజాస్వామ్యస్ఫూర్తిని కలిగిస్తూ అనేక ప్రాంతాల్లో మహిళలకు టైలరింగ్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బాలలకు ఆటపాట మాట ద్వారా విద్యా వికాసం కల్పించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ముందుగా ఐద్వా జెండాను సీనియర్ నాయకురాలు వై అంజనీ దేవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కె రాజేశ్వరి, జి కళ్యాణి, బి రంగమ్మ, ఎన్ హరిణి, యు ఉష, వి రమాదేవి, బి పద్మ, కె ఈశ్వరమ్మ, పి సుజాత, కె అన్నపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ సీనియర్ జర్నలిస్టు మృతి



**(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 19)**

గోపవరం మండలం మడకల వారి పల్లెకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రఘురామిరెడ్డి సోమవారం మృతి చెందారు. ఈయన ఎన్నో సంవత్సరాలుగా వార్త పత్రికలో గత 20 సంవత్సరాలుగా, అలాగే ఇతర దినపత్రికలలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ ఆయా మండలాల అధికారులు, మరియు నాయకులకు సుపరిచితుడుగా ఉండేవారు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజుల క్రితం బద్వేలు నూతన బైపాస్ హైవే రోడ్డుపై ఆయన, మరొకరు కారులో వస్తుండగా కారు పశువులను ఢీకొనడంతో రఘురామి రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయనను కడప రిమ్స్ కు తరలించిన విషయం తెలిసిందే. అక్కడ నుంచి ఇంకా మెరుగైన చికిత్స కొరకు బెంగళూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉంచి అత్యధికంగా లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ చికిత్స వారి కుటుంబ సభ్యులు చికిత్స చేయించడం జరిగింది. వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆయన మృత్యును ఆపలేకపోయారు. తీవ్ర చికిత్స అనంతరం ఆదివారం ఆయన మృతి చెందినట్లు తెలియగానే గోపవరం మండలం అంతా దిగ్భ్రాంతికి గురైంది. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన పార్తివ మృతదేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, కరెంట్ రమణారెడ్డి, రాధాకృష్ణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, తదితర వైసిపి నాయకులతో పాటు టిడిపి నాయకులు టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి, టిడిపి నాయకులు, గోపవరం మండల అధికారులు అలాగే మీడియా మిత్రులందరూ ఆయన మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఉప విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 19)**

మండలంలోని మహ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి ఎం శ్రీనివాసులు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన ఉదయం 8:30 గంటలకు పాఠశాలకు చేరుకొని పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జరుగుతున్న పదవ తరగతి స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. వారు ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించి, తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక జరిగే తీరుతెన్నులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊరే రాధాకృష్ణను అడిగి, వివరాలు తెలుసుకొని, మెచ్చుకున్నారు. అనంతరం ప్రార్థనా ప్రాంగణంలో జరిగే ప్రార్థనలో పాల్గొని, ప్రార్థన జరిగే విధానమును చూసి సంతోషించారు. విద్యార్థులతో ముచ్చటించి, అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఆ తర్వాత పాఠశాలలో గల గ్రంథాలయమును సందర్శించి, అందలి పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయం ఆవశ్యకతను వివరించారు. ప్రతి విద్యార్థి నిత్యం గ్రంథాలయమును సందర్శించాలని, పుస్తక పఠనం చేయాలని తెలియజేశారు. పాఠశాల గ్రంథాలయ నిర్వహణ వారిని ఎంతగానో ఆకట్టుకున్నది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పనితీరును మెచ్చుకున్నారు. విద్యార్థుల ప్రగతి, ప్రతిస్పందనలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు.

## జయ - విజయ్ మెమోరియల్ క్రికెట్ విజేత లింగసముద్రం జట్టు

### ప్రైజ్ మనీ అందజేసిన జనసేన నేత డాక్టర్ మహీధర్ నాయుడు




**(షణ్ముఖ వెలుగు, లింగసముద్రం, జనవరి 19)**

మండల కేంద్రమైన లింగసముద్రం గ్రామంలోని బలిజపాలెం వద్ద సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని జయ శేఖర్ - విజయ్ శేఖర్ల జ్ఞాపకార్థం వారి మిత్ర బృందం ఈ 9వ తేదీ నుంచి మండల స్థాయిలో క్రికెట్ పోటీలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పోటీలలో విన్నర్‌గా నిలిచిన లింగసముద్రం జట్టుకు విజయ్ శేఖర్ - జయ శేఖర్ లకు బాల్య స్నేహితుడు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ అధికారి, జనసేన నేత డాక్టర్ మహీధర్ నాయుడు స్పాన్సర్ చేయగా, ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న లింగసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఉమ్మడిశెట్టి. మాధవ రావు, లింగసముద్రం మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి. నాగేశ్వరరావు తదితరులు విజేతగా నిలిచిన లింగసముద్రం జట్టుకు రూ. 15,116లు అందజేశారు. రన్నర్స్‌గా నిలిచిన లింగ సముద్రం దక్షిణ వీధి సంఘం జట్టుకు అందించిన రూ. 10,116లు, తృతీయ బహుమతి పొందిన జంపాలవారిపాలెం జాగ్వర్స్ జట్టుకు రూ. 5,116లను జయ శేఖర్ - విజయ శేఖర్ల మిత్రబృందం స్పాన్సర్ చేయగా, అతిథులు సదరు జట్టు సభ్యులకు అందజేశారు. వారం రోజుల పాటు అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగిన ఈ పోటీలలో మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన క్రీడాకారునికి మహేంద్ర ట్రాక్టర్స్ తరుపున జయ శేఖర్ - విజయ్ శేఖర్ ల బాల్య స్నేహితుడు తోట నారాయణ అందజేశారు. పోటీల ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్‌బిఐ మాజీ అధికారి, జనసేన నేత డాక్టర్ మహీధర్ నాయుడుతో పాటు జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె ప్రభాకర్, సాంబయ్య, కార్య నిర్వాహకులు ఈర్ల సిద్దయ్య, టి హజరత్, అంజయ్య, విజయ్ భాస్కర్లతో పాటు బలిజపాలెం యూత్ సభ్యులు, జయ శేఖర్ - విజయ్ శేఖర్ల మిత్రబృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బహుమతి ప్రధానోత్సవం అనంతరం అతిథులు, కార్యనిర్వాహకులు సంయుక్తంగా ఎస్‌బిఐ మాజీ అధికారి, జనసేన నేత డాక్టర్ మహీధర్ నాయుడును శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

## తారురోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 19)**

మండలంలోని బోడపాడు గ్రామంలో బోడపాడు గ్రామం నుండి పెదయాచవరం గ్రామం వరకు 1.5 కోట్ల రూపాయల అంచనాలతో (తారు) రోడ్డుకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధికి అనేక నిధులు కేటాయిస్తుందన్నారు. రహదారులు బాగుంటే రవాణా సౌకర్యం పెరిగి అన్ని రకాలుగా జిల్లాకు లాభం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎఎంసి చైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## పేదలకు అండగా స్నేహహస్తం ట్రస్ట్ కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో భోజన వసతి







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి రూరల్, జనవరి 19)**

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ-పరమార్థంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, “పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మానవసేవే మాధవసేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బందిపడే పేదవారు ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. స్థానికులు ట్రస్ట్ చర్యను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని నిలబెడతాయని వ్యాఖ్యానించారు. ట్రస్ట్ సభ్యులు ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ పేదలకు భోజన వసతి, వైద్య సహాయం, విద్యారంగంలోనూ సాయము అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్, బేబీ రాజ్, మోహన్ కుమార్, గౌస్, లక్ష్మణాచారి, ఇమామ్ హుస్సేన్, కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com